క్లుప్తంగా

నేడు విద్యుత్ కోత

కారంపూడి : 33/11 కేవీ మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ కోటేశ్వరరావు తెలిపారు. మండల పరిధిలోని గాదేవారిపల్లె సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం జరుగుతుందన్నారు. సబ్ స్టేషన్‌లో ఫీడర్ల మరమ్మతులు చేయడం జరుగుతుందని విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్‌శాఖ అధికారులకు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు.

ప్రత్యేక అలంకరణలో కనకదుర్గ అమ్మవారు



పిడుగురాళ్ల: పట్టణంలోని చెరువు కట్ట బజారులోని భవానీ నగర్‌లో వేంచేసియున్న కనకదుర్గ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో శుక్రవారం దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరికొంత మంది ఆషాడమాస బోనాలను అమ్మవారికి సమర్పించి అమ్మవారికి కృపను పొందారు. ఆలయ పూజారి హాజరైన భక్తులకు పూజలు నిర్వహించి తీర్ధప్రసాదాలను అందజేశారు.

ఇంటి వద్దకే తల్లులకు సరుకుల పంపిణీ



రెంటచింతల: రాష్ట్ర ప్రభుత్వం జూలై 1 నుంచి గర్భిణులు, బాలింతలకు నేరుగా ఇంటివద్దకే సరుకులను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎం.జ్యోతి తెలిపారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో టిహెచ్ఆర్‌పై తల్లులకు(గర్భిణులు,బాలింతలు)అవగాహన కల్పించి మాట్లాడారు. ప్రతినెల తల్లులకు 3 కేజీల బియ్యం, 1కేజీ కందిపప్పు, 450 గ్రాముల నూనె అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా నేరుగా ఇంటి వద్దకే వచ్చి అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎంఎం జ్ఞానలత, డి.జ్ఞానమ్మ, పి.శారధ, ఎం.వసంతలక్ష్మీ, ఎస్.మహేశ్వరి, పి.స్రవంతి, సిహెచ్ కోవిదా దేవి.తల్లులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ రీజనల్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఎన్నిక



మాచర్ల: పట్టణంలోని మాచర్ల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా 2023–24సం ''రానికి ఎన్నికైన ఆంధ్రా రీజన్‌కు చెందిన 9 రోటరీ క్లబ్‌ల బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని వైభవ రెసిడెన్సీలో గురువారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక రోటరీ క్లబ్ అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి అధ్యక్షత వహించగా రోటరీ క్లబ్ గవర్నర్ 3150 తలా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రా రీజన్ క్లబ్‌లు అన్ని రకాలుగా చైతన్యపర్చేందుకు శిక్షణ నిర్వహించి సేవా కార్యక్రమాలు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో గవర్నర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి, శిక్షకుడు మామిడి సుబ్బారావు, మాజీ గవర్నర్ శివన్నారాయణ, సభ్యులు డా'' కె రామకోటయ్య, శంకర్, నాగూర్‌వలితో పాటు స్థానిక క్లబ్ సభ్యులు ప్రసాద్, శ్రీనివాసరావు, కాశంగి నాగేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులున్నారు.

నేడు విద్యుత్ కోత

దుర్గి: దుర్గి మండలంలో విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి నేడు రాయవరం దగ్గర ఇండస్ట్రియల్ పార్కు లైన్ షిఫ్టింగ్ కారణంగా 33 కేవీ అగ్ని గుండాల ఫీడర్ ఆపడం జరుగుతుందని విద్యుత్ అధికారులు పేర్కొన్నారు. మండలంలోని 33 కేవీ ముటుకూరు సబ్ స్టేషన్, కోలగుట్ల సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు ఉదయం 7గం''ల నుంచి సాయంత్రం 4గం''ల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన



మాచర్ల: పట్టణంలోని 23,24 వార్డుల్లో అంగన్‌వాడీ కేంద్రాలు శిశు సంక్షేమ అధికారిణి రామలక్ష్మమ్మ శుక్రవారం తనిఖీలు చేసి బాలింతలు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వం చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారంతో పాటు అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో లభించిన ప్రభుత్వ సరుకులను ప్రతి ఒక్కరూ పొందాలన్నారు. సీడీపీఓ రామలక్ష్మమ్మ ఆధ్వర్యంలో ప్రతి నెలా అందించే వివరాలను వివరించారు. కార్యక్రమంలో పట్టణ సూపర్‌వైజర్ వి దుర్గా పలువురు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా సంతోషం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు

గురజాల : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా సంతోషం నెలకొందని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మాదుగుల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండవ రోజు శుక్రవారం ఉదయం మాదుగుల గ్రామంలో సాయంత్రం జనార్ధనపురం క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతిఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా...ఏమైనా ఇబ్బందులు పడుతున్నారా అన్న విషయాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి నివేశన స్థలాలు మంజూరు చేయాలని, వార్డుల్లో డ్రైనేజ్ సమస్య ఉందని పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి సంబంధిత సచివాలయ సిబ్బందికి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సత్వరమే అవకాశాన్ని బట్టి పరిష్కరించడం జరుగుతుందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నో సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని ప్రతి ఒక్కరూ మంచి ఉన్నత స్థాయి చదువులు చదువుకోవాలనే ఆకాంక్షతో విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. అదే విదంగా ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలనే ఆలోచనతో వైద్య రంగంలో కూడా పలు మార్పులు చేసినట్లు తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల పాలిట పెన్నిది అన్నారు. గురువారం రాత్రి మాదుగుల గ్రామంలోని సచివాలయాన్ని ప్రారంభించారు. ఆనంతరం గ్రామంలోని సిద్దాడపు మురారి గృహంలో పల్లెనిద్ర చేసి ప్రజలతో కొంతసేపు ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి, వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, మాదుగుల సర్పంచ్ మాచర్ల మరియమ్మ, ఇంచార్జీ సర్పంచ్ గనిపల్లి దానమ్మ , మాజీ సర్పంచ్ బండ్ల వెంకయ్య, మాచర్ల బాబు, జి సాగర్‌బాబు, సిద్దాడపు మురారీ, నాళి గురవయ్య. నాగార్జునరెడ్డి ,కర్రా చిన్న కోటేశ్వరరావు, గిరిబాబు, చలవాది నారాయణ తదితరులున్నారు.

విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ



జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేస్తున్న అల్లయ్య, ప్రిన్సిపల్ నయోమి ఉపాధ్యాయులు

కారెంపూడి: స్థానిక మోడల్ స్కూలు విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను ఎంపీటీసీ, సొసైటీ మాజీ అధ్యక్షుడు బొమ్మిన అల్లయ్య శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అల్లయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో విద్యా సంవత్సరం ప్రారంభమైన రెండు మూడు నెలలకు కూడా కొన్ని పాఠ్యపుస్తకాలు అందని పరిస్థితులను అందరం చూశామని కాని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక నాలుగేళ్లుగా పాఠశాలలు ప్రారంభించిన రోజునే పాఠ్యపుస్తకాలు నోట్‌బుక్స్ అన్నీ కూడా అందించడం జరిగిందని అల్లయ్య పేర్కొన్నారు. వాటితో పాటు విద్యార్థులకు అవసరమైన పుస్తకాల బ్యాగ్‌లు, యూనిఫాం దగ్గర నుంచి బూట్లు వరకు అన్నీ సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. అంతే కాకుండా అమ్మఒడి ద్వారా ప్రభుత్వం ఏడాదికి రూ.15వేలు చేయూత కూడా అందిస్తోందని, నాణ్యమై పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందిస్తోందని ఇలా విద్యకు పతాక స్థాయిలో ప్రాధాన్యమిస్తున్న విద్యాభివృద్ధే దేశాభివృద్ధిగా భావించిన ముందు చూపున్న ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ఆదర్శవంతంగా నిలిచారని అల్లయ్య వివరించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో హంగులు చూస్తుంటే విద్యార్థులకు కూడా చదువుపై మక్కువ కలిగి ఎక్కువ మంది పిల్లలు స్కూల్స్‌కు వస్తున్నారన్నారు. జగన్ మామ కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులు బాగా చదువుకుని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నయోమి, విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు పల్లపోగు శ్యాంసన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దోమల నివారణతోనే మలేరియా దూరం



మలేరియా మాసోత్సవాల్లో భాగంగా ర్యాలీని నిర్వహిస్తున్న సర్పంచ్ , మలేరియా అధికారులు

మంచికల్లు(రెంటచింతల): నివాస పరిసర ప్రాంతాల్లో దోమల నివారణతోనే మలేరియాను దూరం చేయవచ్చునని మాచర్ల మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ డి.లక్ష్మయ్య అన్నారు. మలేరియా మాసోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని మంచికల్లు గ్రామ పురవీధుల్లో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. దోమల కారణంగా పైలేరియా, చికెన్‌గున్యా, డెంగీ జ్వరం, మెదడువాపు తదితర వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా దోమ తెరలను, కిటికీలకు మెష్‌లను వాడాలని సూచించారు. ప్రతి శుక్రవారాన్ని ఖచ్చితంగా డ్రైడేగా పాటించాలన్నారు. ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రతతోపాటు నివాస పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పొట్లపాటి చంద్రారెడ్డి, మలేరియా సూపర్ వైజర్ ఎస్‌కే నాగూర్ భాష, స్కూల్ హెచ్ఎం వి.వసంత కుమారి, హెల్త్ అసిస్టెంట్‌లు శివ, బాలయ్య, ఆరోగ్య కార్యకర్త రాణి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితుల ప్లాట్లలో పెట్టిన విగ్రహాన్ని తొలగించాలని వినతి



నిర్వాసితులకు కేటాయించిన ప్లాట్లలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

దాచేపల్లి : పులిచింతల ముంపు గ్రామమైన ఏలియంపేట నిర్వాసితులకు కేటాయించిన ప్లాట్లలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని తక్షణమే తొలగించాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుక చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. నగర పంచాయతీ పరిధిలో ఏలియంపేట నిర్వాసితులకు ప్రభుత్వం కేటాయించిన ప్లాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. నిర్వాసితులకు కేటాయించిన ప్లాట్లలో అక్రమ పద్ధతుల్లో అంబటి నవకుమార్ అనే వ్యక్తి తన ఆస్తులకు మార్కెట్ విలువ పెంచుకునేందుకు విగ్రహం పెట్టించారని ఆయన రోపించారు. దళిత వర్గానికి చెందిన నిర్వాసితులకు కేటాయించిన ప్లాట్లను వారికి చెందకుండా నవకుమార్ మత విద్వేషాలు పురిగొల్పి రెచ్చగొడుతున్నారని, నవకుమార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ప్లాట్లలో పెట్టిన విగ్రహాన్ని తరలించి ఆ ప్లాట్లలోకి నిర్వాసితులు వచ్చేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రకటన వెలువరించిన వారిలో దేశభక్తులు ఉద్యమం రాష్ట్ర అధ్యక్షుడు కె. శ్రీనివాసరావు తదితరులున్నారు.

26న న్యాయ విజ్ఞాన సదస్సు

పిడుగురాళ్ల: పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఈ నెల 26వ తేదీన న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు శుక్రవారం పిడుగురాళ్ల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మురళీగంగాధర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులు, యువకులు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నాలని ఈసందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి 16 రోజుల పండుగ



హోమం నిర్వహిస్తున్న అర్చకులు, పివిఆర్ కమిటీ సభ్యులు

మాచర్ల: పట్టణంలో బస్టాండ్ సెంటర్‌లో వేంచేసియున్న శ్రీఅలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామి వారి సుదర్శన నరసింహమూర్తి, శ్రీరాజ్యలక్ష్మి, వీరాంజనేయ, జయ విజయుల విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా 16 రోజుల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పలువురు అర్చకుల ఆధ్వర్యంలో శాంతి హోమం, ఆంజనేయ స్వామి ఆకు పూజ నిర్వహించి స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడు జిల్లాల వైఎస్సార్‌సీపీ యువజన విభాగ జోనల్ కో ఆర్డినేటర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హోమ కార్యక్రమాన్ని పివిఆర్ అర్చకులతో కలిసి నిర్వహించారు. వందలాది మంది భక్తులు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీకి చెందిన అభివృద్ధి కమిటీ సభ్యులు వీరాంజనేయ రెడ్డి, చుండూరు మల్లిఖార్జునరావు, చెన్నకేశవ, కొత్తమాసు బ్రహ్మారావు, మాజీ జెడ్పీటీసీ బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, ఇస్కం ట్యాక్స్ అధికారి కృష్ణారెడ్డి, పిన్నెల్లి తేజలు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

రైతు కూలీ సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేద్దాం



రైతు కూలీ సంఘం జిల్లా మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రైతు కూలీ సంఘం నాయకులు

పిడుగురాళ్ల: రైతు కూలీ సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా మహాసభలు రెంటచింతలలో ఈ నెల 27 నిర్వహించడం జరుగుతుందని మహాసభను విజయవంతం చేయాలని మహాసభల వాల్ పోస్టరును బీడీల చెన్నయ్య ఆవరణలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు కామ్రేడ్ నీలాద్రి రాంబాబు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా జిల్లాలో పేదలు, రైతులు, రైతుకూలీల కోసం దున్నేవాడికే భూమి నినాదంగా భూములు కల్పించాలని, ప్రజల పక్షాన పోరాడుతూ త్యాగాలతో సాగుతున్న రైతుకూలీ సంఘం కొత్త కమిటీ ఎన్నుకుని ప్రజల సమస్యలను పరిష్కరించాలో ఐక్య కార్యచరణతో కొనసాగేందుకు ఈ మహాసభలను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు వెంకటస్వామి, కాశమ్మ, కోటేశ్వరమ్మ, వెంకటేశ్వర్లు, ఎస్‌వైఎస్ జిల్లా నాయకులు పి. అనీలు తదితరులు పాల్గొన్నారు.

విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

దాచేపల్లి : అట్టడుగు వర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని కేసానుపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ అయ్యింది. అప్‌గ్రేడ్‌కు సంబంధించిన శిలఫలాకాన్ని ఎమ్మెల్యే కాసు శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం సభలో ఎమ్మెల్యే కాసు విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. అట్టడుగు వర్గాలకు చెందిన విద్యార్థులు విద్యలో రాణించకుండా ఉండాలని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని, కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అట్టడుగు వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే కాసు చెప్పారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా విద్యపై దృష్టి పెట్టలేదని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న విద్యపై దృష్టి సారించి వేలకోట్లు ఖర్చు చేస్తున్నారని ఆయన చెప్పారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను సమూలంగా అభివృద్ధి చేస్తున్నారని, ఢిల్లీ, హైదరాబాద్ పట్టణాల్లోని ప్రైవేట్ స్కూళ్లలో ఉండే వసతులను మన రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం జగన్ కల్పించారని ఎమ్మెల్యే కాసు అన్నారు. ఇంగ్లిష్ మీడియంను ప్రతిపక్షలు వ్యతిరేకిస్తున్నాయని, సొంత భాషతో పాటు ప్రపంచాన్ని ఏలుతున్న ఇంగ్లిష్‌ను కూడా నేర్పించేందుకు ప్రభుత్వం కృషి చేసిందని ఆయన చెప్పారు. ఇంగ్లిష్ భాషపై పట్టుసాధించే మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించే అవకాశాలు ఉన్నాయని, మంచిని ప్రోత్సహించాల్సిన ప్రతిపక్షలు వ్యతిరేకించడం ధారుణమన్నారు. మారుమూల పల్లెల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు ఇంగ్లిష్‌లో రాణిస్తే ఈ గ్రామంతో పాటుగా కుటుంబాలు అభివృద్ధి బాటలో పయనిస్తాయని, తరతరాలు కుటుంబాలు బాగుంటాయని ఎమ్మెల్యే కాసు తెలిపారు. కేసానుపల్లి, తక్కెళ్లపాడు, అలుగుమల్లెపాడు, కాచవరం, ఇనుపరాజుపల్లిలోని విద్యార్థులు హైస్కూల్ చదువుల కోసం దాచేపల్లికి వెళ్లేటప్పుడు పడుతున ఇబ్బందులు తన దృష్టికి తీసుకువచ్చారని, విద్యార్థుల భవిష్యత్ కోసం పట్టుబట్టి ఈ స్కూల్‌ను హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేయించామని ఎమ్మెల్యే కాసు చెప్పారు. అనంతరం గ్రామంలోని 30 మంది ఎస్టీలకు నివేశన స్థలాలకు సంబంధించిన పట్టాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కాసు అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, సర్పంచ్ వినుకొండ కోటేశ్వరరావు, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్‌సత్తార్, సొసైటి అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కోట కృష్ణ, మాజీ మండల కన్వీనర్ షేక్ జాకీర్‌హుస్సేన్, మాజీ సర్పంచ్ మందపాటి రమేష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు చెట్టిపొగు ఏసురత్నం , నాయకులు నెల్లూరి కోటేశ్వరరావు, ఉల్లేరు హనుమంతరావు, బొల్లా శ్రీనివాసరావు, చుండు రామారావు, నెల్లూరి రామారావు, కర్నాటి గాంధీ, జక్కుల వీరాస్వామి, వినుకొండ పెదజాను, మీసాల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమంపై ప్రత్యేక సమావేశం

ఎంపీపీ దాసరి చౌడేశ్వరి



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగాన్ని తిలకిస్తున్న ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, అధికారులు



జగనన్న సురక్ష పథకం గురించి వివరిస్తున్న మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు

రెంటచింతల: రాష్ట్రంలో అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించినట్లు ఎంపీపీ దాసరి చౌడేశ్వరి తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి కార్యాలయం తాడేపల్లి నుంచి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యక్ష ప్రసారంలో ప్రసంగాన్ని ఆమె స్థానిక మండల పరిషత్ కార్యాలయలంలో అధికారులతో కలిసి తిలకించి మాట్లాడారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నెల రోజుల పాటు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికి సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా జనన, మరణ, కుల, ఆదాయ, సీసీఆర్‌సి కార్డులు, రేషన్ కార్డులను ఉచితంగా అందించేందుకు ఈ పథకం చేపట్టినట్లు తెలిపారు. కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా దళారుల ప్రమేయం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందజేస్తున్న జగనన్న ప్రభుత్వానికి లబ్దిదారులు అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రామచంద్రరావు, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ కొత్త నరేంద్రారెడ్డి, గృహనిర్మాణశాఖ ఏఈ శ్రీనివాసరావు, కార్యదర్శి జి. అనంతకోటేశ్వరావు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కారెంపూడి: ఇంకా మిగిలి ఉన్న ప్రతి ఇంటి సమస్యను తెలుసుకుని నూరు శాతం సమస్యలను పరిష్కరించి ప్రజలకు నూరు శాతం సంతోషాన్ని కలిగించడానికి ప్రభుత్వం చేపట్టిన 'జగనన్న సురక్ష' కార్యక్రమ నిర్వహణపై మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఎంపీడీఓ జి శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ జి శ్రీనివాస్, ఈఓపీఆర్డీ కె సత్యప్రసాద్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సురక్ష కార్యక్రమ షెడ్యూలును ఎంపీడీఓ ప్రకటించారు. వచ్చే నెల ఒకటవ తేదీ చినగార్లపాడు గ్రామం నుంచి కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు. తర్వాత 3వ తేదీ గాదెవారిపల్లె, 5వ తేదీ చినకొదమగుండ్ల, 7వ తేదీ పెదకొదమగుండ్ల, 10వ తేదీ చినగార్లపాడు, 12న పేటసన్నెగండ్ల, 14వ మిరియాల, 17వ తేదీ ఒప్పిచర్ల 1లో, 19వ తేదీ ఒప్పిచర్ల 2లో, 21వ తేదీ నరమాలపాడులో, 24న కారెంపూడి–1లో, 25న కారెంపూడి–2లో జగనన్న సురక్ష కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమం ప్రారంభమయ్యే నాటికి వలంటీర్లు తమ పరిధిలోని 50 గడపల్లో మిగిలి ఉన్న అన్ని సమస్యలను గుర్తించాలని ఎంపీడీఓ ఆదేశించారు. గుర్తించిన ఆ సమస్యలను జగనన్న సురక్ష కార్యక్రమం రోజున తక్షణమే పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి సురక్ష టీమ్‌లను ఏర్పాటు చేశారు. ఏర్పాటైన జగనన్న సురక్ష టీమ్‌లు ఆయా గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ సూచించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు వీఆర్వోలు, గ్రామ కార్యదర్శులు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

మాచర్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష లాంచింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా మాచర్ల మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్, కమిషనర్ ఈ వి రమణబాబు, ఎంపీడీఓల ఆధ్వర్యంలో జరిగిన వీడియో కాన్ఫరెన్సులో భారీ స్థాయిలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లాంచింగ్ చేసిన సురక్షా కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా జగన్ సందేశాన్ని ప్రతి శాఖాధికారులు వందలాది మంది ఈ వీడియో కాన్ఫరెన్సులో ఆయా వార్డు కౌన్సిలర్లు, వివిధ శాఖాధికారులు పాల్గొని జగనన్న సురక్ష ప్రాధాన్యత గురించి తెలుసుకున్నారు.

దుర్గి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న సురక్ష పథకం శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు వీడియో కాన్ఫరెన్సు ద్వారా తిలకించి పథకం అమలు గురించి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీఓ సమతా వాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హత ఉండి లబ్ధి పొందని గృహాలను సందర్శించి పూర్తి వివరాల సేకరించి వారికి లబ్ధి పొందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగులు, వలంటీర్లు ఇంటి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు రానికి వారి పూర్తి వివరాలు సేకరించాలన్నారు. జులై 1 నుంచి 31వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతుందన్నారు. ముటుకూరు సచివాలయం ప్రారంభమై జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ తోటకూర నాగేశ్వరావు, ఎంపీటిసి పసుపులేట వెంకటరామయ్య, సచివాలయ సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి జిఎల్ఎస్ గుప్తా, ఏఈ వెలిగొండ రెడ్డి, ఎఓ శివప్రసాద్, ఆయా గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి: సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్ళాలని ఎంపీడీఓ డి ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్సు వీక్షించిన అనంతరం ఆయన మాట్లాడారు. సీఎం జగన్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి గృహానికి వచ్చేలా చూడాల్సిన బాధ్యత వలంటీర్లు, సిబ్బంది పై ఉందన్నారు. అర్హులై ఉండి పథకాలు రానివారుంటే శనివారం నుంచి ఈ నెల 30వ తేదీ వరకు ప్రతి ఇంటికి సందర్శించి గుర్తించాలన్నారు. జులై 1 నుంచి 31వ తేదీ వరకు జరిగే కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు రెండు టీంలుగా ఏర్పడి సచివాలయాలలో పర్యటించి వారికి కావాల్సిన ధృవీకరణ పత్రాలను ఉచితంగా అందిస్తామన్నారు. జగనన్న సురక్ష ద్వారా పథకాలు రాని వారిని గుర్తించి వారికి ఆ సంక్షేమ పథకాలు అప్పటికప్పుడే మంజూరయ్యేలా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కోటేశ్వరరావు నాయక్, డిటి రాజశేఖర్‌నాయక్, ఆర్ఐ లక్ష్మమ్మ, వీఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: పరిష్కరించదగిన సమస్యలను పరిష్కరించే విధంగా వలంటీర్లు, గృహసారధులు పని చేయాలని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అన్నారు. పట్టణంలోని 13వ సచివాలయంలో జగనన్న సురక్ష పథకంపై వలంటీర్లుకు, గృహసారధులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన వారికి ఉచితంగా క్యాస్ట్, ఇన్‌కాం, మరణ, పుట్టిన సర్టిఫికెట్లను అందించడంతోపాటు మరికొన్ని సర్టిఫికెట్లను ఉచితంగా అందిస్తారని తెలియజేశారు. అంతేకాకుండా సమస్యలు ఏమైనా ఉంటే వారికి క్యాంప్ నిర్వహించిన సమయంలో తప్పకుండా వారికి తెలియజేసి వారి సమస్యను పరిష్కరించే విధంగా చూడాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పిస్తున్నారని, దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌వో బ్రహ్మారెడ్డి, కేఏస్ కన్వీనర్ జూలకంటి శ్రీనివాసరావు, కౌన్సిలర్ అన్నెం పద్మావతి, సచివాలయ కన్వీనర్ బత్తుల నాగిరెడ్డి, ముక్కాల పిచ్చయ్య, సచివాలయ అడ్మిన్ నాగార్జునరెడ్డి, సచివాలయసిబ్బంది బాలరాజు, సౌందర్య, వలంటీర్లు, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

మాచవరం: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీడీఓ యు.బి.వరప్రసాద్ అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమ నిర్వహణలో భాగంగా స్థానిక వడియరాజుల కల్యాణ మండపంలో వలంటీర్లకు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల పాటు వలంటీర్లు తమ పరిధిలో ఉన్న 50 గృహాలను సందర్శించి, సమస్యలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. 11 అంశాలకు సంబంధించిన అవసరాలపై జులై 1 నుంచి షెడ్యూల్ ప్రకారం జరిగే గ్రామ సభల్లో సమస్యలను పరిష్కరించేలా చూడాలన్నారు. మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు సమన్వయంతో కలిసి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ వంకాయల రమేష్, మండల కో–ఆప్షన్ మెంబర్ మహమ్మద్ జానీ, ఈఓఆర్‌డీ వెంగళరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

విత్తనాలు, పురుగుమందుల షాపులను తనిఖీ చేసిన ఏడీఏ



పత్తి ఫ్యాక్టరీలో విత్తనాల షాపులో తనిఖీలు చేస్తున్న ఏడీఏ జగదీష్‌రెడ్డి

మాచర్ల: పట్టణంలోని పలు విత్తనాలు, పురుగుమందుల షాపులను మాచర్ల వ్యవసాయ సహాయ సంచాలకులు(ఏడీఏ) జగదీష్‌రెడ్డి తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా పత్తి విత్తనాల షాపుల్లో విక్రయాల గురించి తనిఖీలు జరుపుతూ ప్రతి షాపులో నిల్వలు, అమ్మకాల రిజిష్టర్‌ను తనిఖీచేసి ఆయా విత్తనాలకు సంబంధించిన శాంపిల్స్ సేకరించారు. ఎటువంటి పరిస్థితుల్లో నకిలీ విత్తనాలు అమ్మకం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విత్తనాలు, ఎరువుల షాపులు సీజ్ చేస్తామనే విషయాన్ని గమనించాలని చెబుతూ ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారం అమ్మకాలన్నారు. కార్యక్రమంలో ఏఓ కె లక్ష్మారెడ్డి, వ్యవసాయ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.